ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.17.04.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రైతుల భూములకు భూ భారతి పూర్తి భరోసాను ఇస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
2. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ అధ్యక్షునిగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ , సభ్యులుగా శివాది ప్రవీణ , Dr B కిశోర్ ఈ ఉదయం బాధ్యతలు స్వీకరించారు
3. కాంగ్రెస్ అగ్రనేతల పేర్లను నేషనల్ హెరాల్డ్ ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ రాష్ట్ర కమిటీ హైదరాబాద్ లోని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టొరేట్ ఎదుట ఈ రోజు ధర్నా నిర్వహించింది.
4. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో మూడు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

--------------------

**PONGULETI**

భూ భారతి చట్టం దేశా నికి ఆదర్శంగా నిలుస్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం

కాజీపూర్ లో భూ భారతి పైలట్ ప్రాజెక్టును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ధరణిలో దరఖాస్తు చేసేందుకు డబ్బులు కట్టాల్సి వచ్చేదని అన్నారు. భూ భారతిలో రూపాయి కూడా చెల్లించకుండానే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రైతుల భూములకు భూ భారతి పూర్తి భరోసా ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం కొల్లగొట్టిన పేదల భూములను గుర్తించి ఆ భూములను అర్హులైన పేదలకు ఇస్తామన్నారు. ధరణిలో అనేక అక్రమాలు జరిగాయన్నారు.

**SHANKAR**

-----------------

**SHRC:**

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ అధ్యక్షునిగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, సభ్యులుగా శివాది ప్రవీణ , Dr B కిశోర్ ఈ ఉదయం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ లోని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. విశ్రాంత జిల్లా న్యాయ మూర్తి శివాది ప్రవీణ మెంబరు జుడీషియల్ గా, విశ్రాంత IAS అధికారి Dr B కిషోర్ నాన్ జుడీషియల్ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ అక్తర్ రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తిగా మూడేళ్ళ పాటు సేవలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల SC ఉప కులాల వర్గీకరణ పై ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ కు నేతృత్వం వహించారు.

**(MSL)**

----------------------

**కాంగ్రెసు -ధర్నా:**

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెసు పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ , రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఈరోజు హైదరాబాద్ లోని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఎదుట ధర్నా చేసింది. ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ధర్నాలో AICC ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , పలువురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు , సీనియర్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు కాంగ్రెసు నాయకులు శాసనసభ ఎదురుగా ఉన్న గన్ పార్క్ నుంచి, ర్యాలీగా ED కార్యాలయానికి చేరుకున్నారు.

----(MSL)

**PONNAM PRABHAKAR -SIDDIPET**

దేశాభివృద్ధి కోసం ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే ఆలోచనతోనే అగ్రనాయకులను వేధింపులకు గురి చేస్తున్నారని చెప్పారు. రాజకీయంగా ప్రత్యర్థుల పట్ల కక్ష సాధింపు ధోరణి మంచిది కాదని అన్నారు. సీబీఐ, ఈడీలను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగపరుస్తుందని అన్నారు.

(PTC)

**ED RAIDS**

సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో ఎన్‌ఫోర్స్‌నమెంట్ డైరక్టరేట్ అధికారులు చేపట్టిన సోదాలు ముగిసాయి. ఈ సోదాలతో సురానా పలు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి అక్రమ లావాదేవీలకు పాల్పడినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణంతో షేల్ కంపెనీలకు నిధుల బదలాయింపు చేశారని , పెద్ద మొత్తంలో రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్టు అధికారులు నిర్ధారించారు. సురానా ఇండస్ట్రీస్ ఎండీ నరేంద్ర సురానా నివాసం, కార్యాలయాలు, అనుబంధ కంపెనీలు సాయి సూర్య డెవలపర్స్ సతీష్ ఇల్లు , కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి భారీగా నగదు , డాక్యుమెట్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------

**KTR PC**

రాష్ట్రంలోని పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత సైన్యంలా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు విమర్శించారు. ముఖ్యమంత్రికి అనుకూలంగా పని చేస్తున్న అధికారులు పోలీసులపై సుప్రీంకోర్టుకు వెళ్తామని చెప్పారు. ఈరోజు హైదరాబాద్ లో ఆయన

మీడియాతో మాట్లాడుతూ... ఆర్థిక , పర్యావరణ దోపిడీపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించాలని కోరారు. లేదంటే బీజేపీ చేతల పార్టీ కాదని , మాటల పార్టీ అని ప్రజలు అనుకుంటారని అన్నారు.

**జనగామ - కడియం శ్రీహరి**

దేశంలో సన్నాలకు 500 రూపాయల బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తెలిపారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం లక్ష్మి తండా , ఇబ్రహీంపూర్ గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇదే మండలంలోని ఇబ్రహీంపూర్ లో ఎంపీ నిధులతో నిర్మించిన మహిళా భవనాన్ని , లక్ష్మి తండాలో 2కోట్ల 80లక్షలతో నిర్మించిన బీటి రోడ్డు ను ప్రారంభించారు.

**పిటిసి, జనగామ**

**WANAPARTY**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులు ఐదేళ్ల లోపు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచితంగా పౌష్టికాహారం అందిస్తున్నాయి. ఇందులో భాగంగా వనపర్తి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు బాలామృతం , కోడి గ్రుడ్లు, బరువు తక్కువ ఉన్న పిల్లలకు బాలామృతం ప్లస్ పంపిణీ చేస్తున్న ట్లు వనపర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు, అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి ఆకాశవాణి వివరించారు.

సౌండ్ బైట్ : వనపర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు,అంగన్వాడీ సూపర్వైజర్ జ్యోతి

(PTC)

**RAJANNA SIRICILLA**

వేములవాడ  శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి  , విస్తరణ పై దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,  దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్    ,   రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో పాటు ఆలయ          కార్యనిర్వాహక అధికారి వినోద్    , ఆర్కిటెక్స్ , స్థపతులు  ఇంజనీరింగ్ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

(PTC)

**TS RAINS**

నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల   ఆవర్తనం బలహీనపడింది. దీని ప్రభావంతో రాబోయే  మూడు  రోజులపాటు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాబోయే 3 రోజులు పగటి ఉష్ణోగ్రతలు  సాధారణం కంటే  2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉన్నదని హెచ్చరించింది.  ఈరోజు  జయశంకర్-భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి-కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని పలుచోట్ల ఉరుములు     , మెరుపులు, గంటకు 30-40 కి.మీ వేగంతో కూడిన ఈదురుగాలులతో కూడిన వర్షం  కురిసే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నది.

**(PN)**

## ASIFABAD COLLECTOR

ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ విత్తనాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మహారాష్ట్ర నుండి నకిలీ విత్తనాల రాకుండా అరికట్టేందుకు నిఘాను కట్టుదిట్టం చేస్తున్నామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా అమ్మితే సమాచారం అందించాలని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**బైట్ - కలెక్టర్ వెంకటేశ్ దోత్రే**

(పిటీసీ)

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.